కథ

# మాలపిల్ల

"నీ కెందుకమ్మా ఈ అనవసరపు ప్రయాణం? నాకంటే తప్పదు. స్వంతంగా వెళ్లి ఆ రైతులతో మాట్లాడితే కాని కుదిరేటట్లు లేదు వ్యవహారం. ఇప్పటికే ఆ పాలెం రోడ్డు ఏమీ బాగువడలేదు. బస్సులో వెళ్లి వచ్చేసరికి ఒళ్లు హూనమైపోతుంది. నీ అమెరికా ప్రయాణం కూడా దగ్గరపడుతోంది కదా, మరి ఆ ఏర్పాట్లు..." అని నాన్న నన్ను వారించచూశారు.

"చిన్నప్పుడెప్పుడో చూసిన ఊరు, మనుష్యులూను. మళ్లీ చూడాలని ఉంది నాన్నా! అమ్మకూడా వస్తానంది. అందరం టాక్సీలో వెళ్లి వచ్చేస్తే బాగుంటుంది నాన్నా" అన్నా.

"ఓహో! అమ్మని కూడా పూన్చేవన్నమాట. ఇకనేం...అలాగే వెళ్దాం" అన్నారు నాన్న.

నాన్నతో ఎంతో క్లుప్తంగా, శాంతంగా, 'చిన్ననాడు చూసిన ఊరు...మళ్లీ చూడాలని ఉంది' కారణం చెప్పినా, నా మనసులో మటుకు ఎంత త్వరగా పాలెం వెళ్దామా, ఆ పిల్లని చూద్దామా అని ఎంతో ఆతృతగా, ఆశగా ఉంది.

పదిహేనేళ్ల కితం పాలెం వెళ్లినప్పటి అనుభవాలూ, సంఘటనలూ ఇప్పుడిప్పుడే జరిగినట్లుగా ఉన్నాయి. సింహాచలం ఎలా ఉందో, దాన్ని ఎవరైనా ఆదరించారో లేదో? ఊరినిండా మనుషులు ఉన్నా, ఆప్యాయంగా పలకరించే మనిషి ఒక్కరుకూడా లేకపోతే ఎవరికైనా సరే ఎలా వుంటుంది? ఆప్యాయత లేదు సరికదా; ఛీత్కారాలతోనే రోజులు గడిపే ఆ సింహాచలం మనసు ఎంత బాధపడుతోందో. త్వరగా వెళ్లి చూడాలి, పలకరించాలి అనుకున్నాను మనసులో.



పదిహేనేళ్లక్రితం చూసిన ఊరు, చిన్నతనపు ఆ అనుభవాలూ, అల్లర్లూ, బామ్మ ప్రేమాభిమానాలూ... అన్నీ ఒక్కొక్కటీ, కమ్మని సువాసనలై నన్ను చుట్టుముట్టాయి. ఇంతలో ఊరు దగ్గరవుతోం దనగానే నా మనసులో మళ్లీ ఆందోళన. నా కళ్లు ఆ అమ్మాయి కోసమే వెతుకుతున్నాయి. కారు తాటితోపు మధ్యనుంచి ఎర్రమట్టిని రెప్పకంటవా, ఎగుడుదిగుడు తోవల్లో ఉయ్యాలలాగ అటూ యిటూ కదులుతూ, ఒళ్లంతటినీ కుదిపేస్తోంది.

"ఇన్నేళ్లయినా ఈ దారి అసలు బాగుపడలేదే! ఈ తోవని చూస్తూంటే, అసలిక్కడ నరసంచారం ఉందా అన్న అనుమానం వస్తోంది" అంది అమ్మ.

"అంటే, నీ మీద నీకే అనుమానం వేస్తోందన్న మాటేగా" అని నాన్న జోక్.

తోటతోపుల్లోంచి, గోర్జీవక్కనుంచి సర్కస్‌లో

రెండు చక్రాలమీద నడిచిన కారులాగే మా కారుకూడా నడుస్తూండగా, ఒక పక్క అమ్మ విసుగు, మరోపక్క నాన్నగారి సరదా. కారుని తప్పుకుంటూ, అక్కడ అక్కడా ఒకరిద్దరు తలపాగా మనుషులు కనిపించారు. ఊరు పొలిమేరల్లో కారు వెళ్లడానికి దారి ఇవ్వకుండా సరదాగా అరుస్తూ పిల్లలు, బోలెడు పిల్లాపెద్దా గుంపులు గుంపులుగా ఏదో డప్పు వాయిద్యం, గజ్జెల చప్పుడు మధ్య ఏవో అరుపులు.....

కారు హారన్ విని మెల్లి మెల్లిగా పక్కకి తప్పుకొని దారి యిచ్చినా, కారు మొహం చూడనట్టు పిల్లలంతా కారుకి ముందూ వెనకా సరదాగా అరుస్తూ కారుకి దగ్గరగా పరిగెత్తడం... మాకు యేదో ఊరేగింపుకి బయల్దేరినట్లుంది. 'పల్లెటూరు కదా, ఏవో సంబరాలు, జాతర్లు మామూలేకదండి' అంటున్నాడు డ్రైవరు. డప్పు వాయిద్యం మధ్యలో, జడలుకట్టిన జుత్తు విరబోసుకని, మొహంనిండా పసుపు, నుదుట కుంకంబొట్టు, ఎర్రని చీరా రవికె, చేతులో వెంకటరమణమూర్తి ఫొటోతో ఒక ఆడమనిషి... మధ్య మధ్యలో గోవిందా... గోవిందా...ఎంకన్నబాబూ, రా యెంకన్నబాబూ... అని అరుస్తోంది. కారు ఎలాగైతేనేం ముందుకి కదిలింది. 'ఒచ్చినారా ఎంకన్నబాబూ, .... ఆ ఎంకన్నే బాబొచ్చినారు... గోవిందా...' అన్న అరుపులు వినిపిస్తూ.... వినిపిస్తూ దూరమయ్యాయి.

మేము యిల్లు చేరేం. ఇంటికి తాళాలు తీసే ఉన్నాయి. ఒకతను, మేం కారు దిగేసరికి చేతులు కట్టుకొని ఎదురొచ్చి, మాకందరికీ వంగి నమస్కారాలు చేసేడు. "రెండేళ్లక్రితం, ముందు వాసలో ఉన్న గదులు రెండూ పెంకు తీయించి, శ్లాబ్ వేయించి, ఎటాచ్డ్ బాత్రూమ్‌తో అన్ని సదుపాయాలూ చేయించినందుకు యిప్పుడు పనికి వచ్చింది. ఇల్లు బాగుచేయించేక, నువ్వు చూడనే లేదు కదే రత్నా?" అమ్మ ప్రశ్నకి "చాలా బాగుంది. నాన్న బలే మంచి పని చేశారు" అన్నాను. "ఇదుగో బామ్మ మంచం మటుకు అలాగే వుంది. ఈ మంచాన్ని విడగొట్టి, కలపతో డబుల్ కాట్ మంచాలు, డ్రెస్సింగ్ టేబిల్ కూడా చేయించీవచ్చు. నాన్న కలా యిష్టం లేదు మరి..."

"వద్దమ్మా, ఈ మంచాన్ని యిలాగే వుంచండి. దీనిమీద సీతా, రాణీ, నేనూ, పాపా, బామ్మతోపాటు పడుక్కుని ఎన్ని కథలు విన్నామో... ఎన్ని కబుర్లు చెప్పుకున్నామో... దీనిమీద ఎప్పుడు పడుకున్నా, ఆ జ్ఞాపకాలు తాజాగా మళ్లీ గుర్తొస్తాయి. ఈ మంచాన్ని మటుకు ఏమీ మార్చొద్దు."

"అలాగేలేవే...ఏదో మాటవరస కన్నానే కానీ..." అంది అమ్మ.



నాన్న పిలిస్తే అమ్మకూడా ముందర వరండాలోకి వెళ్లి, వచ్చిన రైతులతో మాట్లాడుతోంది. నేను గదిలోంచి పెరట్లోకి వెళ్లే తలుపు తీసేను. అదే పెరడు. పెద్దనుయ్యి, నూతి చపటా, మూడురాళ్ల పొయ్యి రామి అంట్లు తోమే గట్టు, బాదం చెట్టూ... అంతే! అప్రయత్నంగానే నా అడుగులు ముందుకు పడ్డాయి.

నూతి చపటా దాటి వెనకాతలి పెరటి తలుపు తీసి చూస్తే, అవే తుమ్మతుప్పలు, మామిడి తోటలు, తాటి తోపు దూరంగా పెద్ద చింతచెట్టు, వీటన్నిటి మధ్యలోంచి గోర్జీ యింకా ముందుకు వెళ్తే, అక్కడ ఉంటాయి ఉయ్యాలలు...ఇంతకీ ఆ 'మాలపిల్ల ఎక్కడుందో!

❄ ❄ ❄

"అదుగో మాలది వచ్చేస్తోంది" అంటూ కేకపెడుతూ రాణీ పరుగెత్తుకొంటూ వచ్చేసరికి ఊగుతున్న ఉయ్యాలని గట్టిగా కాళ్లు నేలకి దన్నుపెట్టి, ఉయ్యాలని బలవంతంగా ఆపి, ఆగీ ఆగగానే కిందకి దూకి పరుగెత్తింది సీత. ఆ ఊపుకి తట్టుకోలేక ఉయ్యాలమీద ఉన్న నేను దభీమని కిందపడ్డాను. కింద గడ్డి ఉంది కనక సరిపోయింది. వెనకనుంచి ఉయ్యాల ఊపుతున్న పాపకూడా సీతావాళ్ల వెనకాలే పరిగెత్తింది. వాళ్లెందుకలా పారిపోతున్నారో అర్థంకాక, అయోమయంగా లేచి పరికిణీ దులుపుకొని, 'పాపా, సీతా, ఆగండర్రా' అంటూ వాళ్ల వెనకే నేనూ పరిగెత్తేను. బామ్మ సరదాపడి కుట్టించిన పట్టుపరికిణీ కాళ్లకి అడ్డంపడుతూ ఉంటే, కంకరరాళ్లు గుచ్చుకొని పాదాలు నొప్పెడుతోంటే, ఏడుస్తూ ఒకచోట ఆగిపోయేను.

సీతావాళ్లంతా ఎటువైపు పారిపోయేరో...ఎవరూ కనిపించలేదు. దుఃఖం ఎక్కువై, ఏమీ తోచక అక్కడే నిల్చొన్న నన్ను దూరంనుంచి ఓ రైతు చూసి, గబగబా వచ్చి, 'నువ్వు రాయుడమ్మగోరి మనవరాలివేనా? ఏటే, ఇక్కడ నిల్చుని ఏడుత్తున్నావ్? ఇంటికి దారి మర్సిపోనావే టమ్మ? పద, నే సూపిత్తాను' అన్నాడు.

## సరిపల్లి మంజుల

అతని వెనకాలే బుంగ్రవంచుకొని బుద్ధిగా వెళ్లేను. పదడుగులు వేసి, మరో మలుపు తిరిగే సరికి పెరటిగుమ్మం కనిపించింది. ప్రాణం లేచివచ్చినట్లయింది.


"అదే మనిల్లు" అని ఆ రైతు వెనక్కి తిరిగి వెళ్లిపోయేడు.

తలుపు దగ్గరగా వేసి ఉంది. లోపల్నుంచి "అసలే దానికి ఊరు కొత్త. దాన్ని ఒక్కర్తినీ వదిలేసి

selvaraaj

## ఇలాంటి అన్నా వుంటాడా?

పరిశ్రమలో కొందరిని "అన్నా!" అంటున్నాట్ట. మగాళ్లను కాదు. హీరోయిన్లను. ఖిలాడీ కుమార్ అక్షయ్, కలిసి పని చేస్తున్న బాలీవుడ్ నటీమణి లారాదత్తాను 'పాజీ' (అంటే పంజాబీలో పెద్దన్నయ్యా) అని పిలవటం అలవాటు చేసుకున్నాట్ట. నిజజీవితంలో లారాదత్తా బాయ్ ఫ్రెండ్ కెల్లీ డోర్జీ, అక్కీకి మంచి మిత్రుడు. అక్కీ, లారా కలిసి చేస్తున్న చిత్రం పేరు 'అందాజ్'. అట్లా పిలవటం వల్ల వేరే రకం సంబంధాలు ఏర్పడేందుకు అవకాశం లేదని అక్కీ అభిప్రాయం కాబోలు! లేక తనకటువంటి సంగతుల పట్ల ఎంత మాత్రం ఆసక్తి లేదని తెలియజేయటానికి అక్కీ



ఆడుతున్న నాటకమేమో? కానీ అదే చిత్రంలోని మరో హీరోయిన్ ప్రియాంకాచోప్రాతో అక్కీకేదో వున్నదంటున్నారు. ఈ సంగతి విన్న అక్కీ, "ఇక నుంచీ ప్రియాంకను కూడా 'పాజీ' అనే పిలుస్తాను" అని ప్రకటించాట్ట. అయినా తెలంగాణలో కదా ఈ అలవాటుండేది? ఇక్కడి కెందుకు పాకిందో?

ఎస్.

వచ్చేస్తారర్రా?" అన్న బామ్మ కేకలు వినిపిస్తున్నాయి.

తలుపు తోసుకొని గుమ్మందాటి లోపలికి అడుగుపెట్టానో లేదో, "అదుగో, రత్న" అని రాణీ, సీతా ఒకేసారి అరిచేరు.

బామ్మ నన్ను చూడగానే, "రారా తల్లిగా. నిన్నాదిలేసి వచ్చేసేరే వీళ్లంతానూ?" అని రెండడుగులు వెనక్కివేసి, "నిన్ను కూడా ముట్టేసుకొందేవిటే ఆ మాలపిల్ల?" అనడిగింది.

"ఏంటి బామ్మా, మాలదెవరు? నన్నెవరూ ముట్టుకోలేదు."

"అయితే కాళ్లూ చేతులూ కడుక్కొని లోపలికి రా" అని నాతో చెప్పి, "బుద్ధిగా యింట్లో ఆడుకోకుండా చెట్లంటా పుట్లంటా అడ్డమైన తిరుగుళ్లు తిరగడం, పైగా మాలపిల్లతో ఆటలూనా? ఏదో శలవులు నాలుగురోజులూ నా దగ్గర ఉంచుకొందామని సరదాపడి మీ అమ్మని, నాన్ననీ ఒప్పించి మరీ మిమ్మల్ని రప్పించుకొన్నాను గదా? నువ్వూ ఈ మధ్య నామాట వినడం మానేసేవులే" అని కోపం, చికాకుతోపాటు ఆయాసం కూడా పడుతూ నన్ను యింట్లోకి తీసుకువెళ్లింది.

"బామ్మా! మాలపిల్లంటే ఎవరు? సీతావాళ్లూ మళ్లీ స్నానం చేస్తున్నారేమీ?" అనడిగితే,

"చూడూ, బంగారూ, మాలపిల్లని ఎవరూ ముట్టుకోకూడదు. పొరపాటున ముట్టుకొంటే వెంటనే తలస్నానం తర్వాతే ఇంట్లోకి రావాలి. తెల్సిందా?"

"ఎందుకూ?"

"మరి ప్రశ్నలు వేయకుమీ"బామ్మ ఖచ్చితంగా చెప్పింది.

ఎప్పుడూ నవ్వుతూ, శాంతంగా ఉండగా చూసిన నాకు బామ్మ కోపం, ఆయాసం చూస్తూంటే భయం వేసింది.

సీతా, పాపా, రాణీ స్నానాలు చేసి వస్తూనే, "మాతోపాటు రాకుండా ఎక్కడకు వెళ్లిపోయేవు? అస్సలు, ఆ మాలపిల్ల మమ్మల్ని ఎవర్నీ ముట్టుకోనేలేదు. ఊరికే మా వెనక పరుగెత్తిందంటే. అయినా, అమ్మమ్మ మా మాట వింటేనా? మాలపిల్ల పేరెత్తితే చాలు ఒకటే కోపం తెల్సా?" అని సీత.

"అయినా సీతా! మాలది మన్ని ఎందుకు ముట్టుకోకూడదే? బామ్మనడిగితే చెప్పలేదు."

"ఏమో, నాకు మటుకు యేం తెల్సు?'

"రాణీ! నీకు తెల్సా?"

"ఊహూ. ఎప్పుడూ యింతే. అమ్మమ్మ అస్సలు మా మాట వినిపించుకోదు"

"అసలు మాలపిల్ల ఎలా వుంటుందే? మీ వెనకాల ఎందుకు పరిగెత్తింది...కొట్టడానికా?"

"అబ్బబ్బా. నీకన్నీ సందేహాలేనే. అసలు మాలది ఎలా వుంటుందో! మేం వెనక్కి తిరిగైనా చూశామా?" అని రాణీ.

"మీ కాకళ్లు లేవేంట్రా? ఇందాకట్నించీ అన్నానికి పిలుస్తూంటే ఏమిటా కబుర్లు?" అన్న బామ్మ కేకలకి అందరం వంటింటి వైపు పరిగెత్తేం.

రోజూలాగే బామ్మ ఆరేసిపెట్టిన మడిబట్టలు కట్టుకొని కిక్కురుమనకుండా భోజనాలు చేసేం. బామ్మకూడా భోంచేసి నడుం వాల్చింది. రోజూ ఐతే సాయంత్రం వరకూ మేము వీధిగదిలోనే కూర్చుని గవ్వలాటో, అష్టాచెమ్మావో, చింతగింజలాటో ఆడుతూ కాలక్షేపం చేసేవాళ్లం. కాని ఆరోజు ఎవ్వరికీ ఆట లాడబుద్ధి కాలేదు.

"నీకు తెల్సా, మాలవాళ్లని ఈ ఊళ్లో గుడికి కూడా రానివ్వరంట. వీరినాయుడు చెప్పేడు"

"వీరినాయుడుకి బోలెడు కథలు వచ్చును. ఇవాళ అడుగుదామా?"

సాయంత్రం చీకటి పడేవేళకి అందరం వీధి అరుగుమీదకు చేరేం. ఇళ్లకి తిరిగి వచ్చే ఆవులు, ఆవుదూడలు, వాటి మెడలో గంటల చప్పుళ్లు, మువ్వల చప్పుళ్లు, మధ్య మధ్యలో వాటి తోకని సరిచేస్తూ 'హె, హె' అంటున్న మందలింపులూ అన్నీ కలగలపుగా చెవులకెంతో యింపుగా అనిపించాయి. "ఆ తెల్ల ఆవుదూడ నాది" అంటే, "ఆ కర్రి ఆవుపెయ్య నాది" అంటూ మాలో మేము వాదించుకున్నాం.

రోజూలాగే వీరినాయుడు లాంతర్లన్నీ శుభ్రంగా తుడిచి, అన్నిట్లోనూ వత్తులు సరిచేసి, కిరసనాయిలు పోసి వెలిగిస్తున్నాడు. మేమంతా వీరినాయుడుచుట్టూ కూర్చుండగా, "వీరినాయుడూ! నీకు బోల్డు కథలు వచ్చుట కదా, మా కివాళ కథ చెప్పవూ?" అనడిగేను.

"నాకేటీ, కతలేటీ, యెవురు సెప్పేరమ్మ నాకు కతలు తెల్సనీ. నాకేటీ తెల్దు" అని సిగ్గుపడుతూంటే,

"ఏటి, మావా, పిల్లలు సరదా పడతా ఉంటే నువ్వు మరీను?" అని రామి, దాంతరువాత మేం కూడా బతిమాలుతే, "మీరంతా బువ్వలు తినేసినాక ఒచ్చి చెప్తాలేండి. ఇప్పుడు నాకు శానా పనుంది" అన్నాడు.

బామ్మ పిలవకుండానే అందరం భోజనానికి రెడీ అయిపోయేం. రోజూ రాత్రిపూట బామ్మ వళ్లో, ఫలహారమో తినేసి మాకందరికీ కూరా అన్నం, పచ్చడీ అన్నం, మజ్జిగాన్నం-- ఒక్కొక్కటీ ఒకే కంచంలో కలిపి ముద్దలు చేసి తినిపించేది. పెద్ద వందిరిమంచంమీద బామ్మ పక్కనే మేము నల్గురం పడుకునేవాళ్లం. కాని వీరినాయుడు కథ చెప్తాడని ఆ రోజు మేము ముందుగదిలో సిద్ధంగా కూర్చొన్నాం.

వీరినాయుడు కథ చెప్పడం మొదలుపెట్టాడు....

"అనగనగా ఓ పల్లెటూరుందండి. మనూరునాగేనే. ఆ ఊరు పొలిమేరకాడ ఓ పెద్ద చెట్టుందండి. ఐతేనండి, రోజూ రేత్తిరయేటయానికి ఆ సెట్టు దగ్గర్నుంచండి ఎవరో మూల్గుతున్నట్లు ఇనిపించేదండి. యెవురికైనా దగ్గరకెల్లి సూడాలంటే బయమేనండిమరి. ఆ సెట్టు పేరే మరి దెయ్యాలసింతసెట్టండి. ఐతేనండి ఓ రోజు..."

"వీర్నాయుడూ! మాకు దెయ్యాల కథ లొద్దు ...మాకు భయం."

"అబ్బే నేదమ్మా...దెయ్యాలకత కాదండీ..."

"బామ్మా! వీర్నాయుడు మాకు దెయ్యాలకథ చెప్తున్నాడు చూడూ" అని సీత బామ్మ దగ్గరికి వెళ్లి ఫిర్యాదు చేయగానే బామ్మ "వీరన్నా, ఇలారా!" అని కేకవేసింది.

"ఏంటమ్మగోరూ"

"ఒరే, పిల్లలకెవరైనా దెయ్యాలకథలు చెప్పి జడిపిస్తారా....నీకు బుద్ధుందా?"

"లేదండమ్మా"

రామితోపాటు మేమంతా ఫక్కుమని నవ్వేం. బామ్మకూడా నవ్వింది. వీర్నాయుడు, 'బయపించనేదండమ్మా' అంటూ నెత్తిమీద తలపాగా సవరించుకొంటూంటే చెవివెనకాల దాచుకొన్న బీడీ కిందపడింది. అది చూసి బామ్మ వాణ్ణి యింకా దెబ్బలాడింది. రామి, దగ్గరే ఉన్న చింతబరికె పుచ్చుకొని బీడీ కాలుస్తూన్నందుకు వాణ్ణి వెంట తరిమింది. ఆ దెబ్బతో అందరం దెయ్యాలకథ గురించి మర్చిపోయి కడుపు పట్టుకొని మరీ నవ్వేం.

అవన్నీ గుర్తే... బామ్మ మమ్మల్ని ముద్దుచేస్తూ తినిపించే గోరుముద్దలూ, మాకోసం శ్రమ అనుకోకుండా చేసిపెట్టిన రకరకాల పిండి వంటలూ, పల్లె స్పెషల్స్ తాటితేగలు, జొన్నపొత్తులు, చెరుకుముక్కలు, జున్నూ, శనక్కాయలు...అన్నీ మాకు తినిపించి, తనే తింటున్నట్లు తృప్తిపడిపోడం, తెల్సినవారెవరో కంచి వెళ్తున్నారని తెలిసి మాకు పట్టువరికిణీలు తెప్పించడం...

మామిడితోటల్లోనూ, తాటితోపుల మధ్యా స్వేచ్ఛగా తిరుగుతూ, తోటివయస్సు పిల్లలతో హుషారుగా, సరదాగా, కబుర్లు చెప్పుకుంటూ, పంపులోంచి దబదబా పడుతూన్న నీళ్లల్లో మొహంపెట్టి ఉక్కిరిబిక్కి రవటం....

అవి చిన్నతనంలో కూడపెట్టుకున్న పెన్నిధులు పెద్దయాక ఎంత తల్చుకొన్నా తరగని ఆనందాన్నిచ్చే అనుభవాలు...

ఓ రోజు, "ఏటొడ్డుకి వస్తారటే తల్లీ? శానా బాగుంటది. మీ బేమ్మర్లు శానామంది వత్తారు. ఏట్లో దీపాలు కూడా వదుల్తారు" అంది రామి.

'ఓ...నేనూ వస్తాను, నేనూ వస్తా'నంటూ ఎగిరిన రాణీ, సీతా, పాపా తెల్లవారుఝామున ఎంత లేపినా లేవలేదు. చలికి రెండు శాలువాలు కప్పుకొని రామితో నేను బయల్దేరాను.

ఉదయం ఐదుగంట లవుతోంది, చలీ, చీకటీను. రామి చెయ్యిపట్టుకొని మెల్లిగా ఏటి దగ్గరకి చేరేను. "ఈ గట్టుమీద కూకోండమ్మ. ఇప్పుడే వత్తాను" అని చేత్తో ఆ గట్టు ఒకసారి తుడిచింది. చలికి వణుకుతూ, శాలువా సరిచేసుకొంటూ అక్కడ గట్టుమీద కూర్చున్నాను. నా పక్కనే ఎవరో అమ్మాయి వణుకుతూ, ముడుచుకొని పడుకొని ఉంది. రామి పూలసజ్జ, దీపం పెట్టిన దొన్నె పట్టుకొనివచ్చి, ఏటొడ్డుకి నన్ను తీసుకువెళ్లింది. ఏటిలో దీపం దొన్నె పూలు నీళ్లలో వదిలి, అందర్నీ చూస్తూ నమస్కారం చేసేను.

తిరిగి అదే గట్టు దగ్గర నన్ను కూర్చోబెట్టి రామి ఎవరితోనో మాట్లాడుతూ అటువక్కగా వెళ్లింది. ఆ అమ్మాయి ఇంకా అలాగే వణికిపోతూ, ముడుచుకొనే వుంది. చీకట్లో మొహం సరిగా కనిపించలేదు. పాపం అనిపించి నా శాలువా ఒకటి తీసి ఆ అమ్మాయికి కప్పేను. ఇంతలో పదండమ్మా అని రామి పిలవడంతో రామితో యింటికి వెళ్లిపోయేను.

ఇంటికి వెళ్లేసరికి బామ్మ తులసి దగ్గర దీపం పెడుతోంది. "తులసమ్మకి దండం పెట్టుకోవే, బంగారీ" అనేసి తులసికి ప్రదక్షిణ చేస్తోంది. ఏవో మంత్రాలు మెల్లిగా వల్లించుకుంటోంది.

"బామ్మా, మరేమో..." అని నేనేదో చెప్ప బోయేసరికి, తన నోటిమీద వేలువేసుకొని, మాట్లాడవద్దన్నట్లు సైగ చేసింది. తిన్నగా గదిలోకి వెళ్లి పందిరిమంచం ఎక్కి రాణి పక్కలో దూరి, ముసుగుపెట్టి మళ్లీ పడుకొన్నాను. ఉదయం ఆలస్యంగా రాణి లేవగా లేచి, స్నానం చేసి వచ్చేక అందరం వాకిట్లో ఎండలో కూర్చొని, రామి దగ్గర చింతపిక్కలాట నేర్చుకొంటున్నాం. బామ్మ వాకిట్లో పెద్ద ప్లాస్టిక్ కవరు పరిచి, దానిమీద ఒడియాలు పెడుతోంది. 'బామ్మా, మేం కూడా నీకు సాయం చేస్తామూ" అంటూ మేం లేచి వెళ్లబోయేసరికి, "ఆ, ఆ, చాలు! అంతమాటన్నారు. అదే చాలు! మీ ఎంగిలి చేతులిందులో పెట్టక్కర్లేదు. దూరంగా కూచోండి" అంది.

"ఎంగిలి చేతులేంటి బామ్మా?"

## నేను రామ్‌గోపాల్ వర్మను కాను!

అన్నాట్ట ప్రముఖచిత్రకారుడూ, దర్శకుడూ ఎమ్మెఫ్ హుస్సేన్. మాధురీనేనే అంటే అతనికున్న వీరపిచ్చి అందరికీ తెలిసిందే. 'హమ్ ఆప్ కే హై కౌన్?' చిత్రాన్ని వందల సార్లు చూట్టం, మాధురి చిత్రాలు అద్భుతంగా సృష్టించటం, దాంతో ఊరుకోక మరో అడుగు ముందుకేసి 'గజగామిని' పేరిట చిత్రం తీయటమూ, అందరికీ తెలిసిన పాతబడిన సంగతులు. అటు పైన కొంత కాలం శబానాఆజ్మీ, సుస్మితాసేన్‌ల చిత్రాలు గీసి వారితో కూడా చిత్రాలు తీస్తాడేమోనని అందరూ అనుకున్నారు. ఇప్పుడు హుస్సేన్ తీస్తున్న చిత్రం పేరు 'మీనాక్షి-ఏ టేల్ ఆఫ్ త్రీ సిటీస్' అట. ఇందులో హీరోయిన్ అందరూ అనుకుంటున్నట్లుగా మాధురి కాదు,



తబ్బూ. "ఇదేమిటండీ, మీ రెండో చిత్రంలోనూ మాధురే వుంటుందని అందరూ అనుకున్నామే?" అని ఎవరో అడిగితే, హుస్సేన్ ఏమన్నాడో తెలుసా? "మాధురినే నా అన్ని చిత్రాల్లోనూ తీసుకోవటం నాకిష్టం లేదు. అట్లా చేస్తే నేను మరో రామ్‌గోపాల్‌వర్మనైపోనా? అట్లా కావటం నాకసలిష్టం లేదు!" అని కచ్చితంగా చెప్పాట్ట. మరి రాముజీ ఏమంటారో?

ఎస్.

"మీకు ఎంగిలి, అంటూ ఏమీ తెలీదు. సర్వం జగన్నాథం" అంది.

"అంటే ఏంటి బామ్మా"

"సరిపోయింది! మీతో కబుర్లు చెప్తోంటే నా పని తెమలదు. సర్వం జగన్నాథం అంటే అంటూ లేదు, ఎంగిలీ లేదు, అంతా ఆ దేముడే అని. అర్థమైందా?" మళ్లీ రామదాసు కీర్తన అందుకొంది. మేం మా ఆటలో మునిగిపోయేం.

ఉన్నట్టుండి బామ్మ ఎవరినో కేకలేస్తున్నట్లు వినిపించింది. అందరం అటు తిరిగి చూస్తే ఎవరో అమ్మాయి రెండు చేతుల్తోను భద్రంగా శాలువా మడతపెట్టి పట్టుకొని, భయం భయంగా చూస్తూ నిల్చొని ఉంది.

రామి వెంటనే లేచి వెళ్లి, 'అదేటే, యిలా గొచ్చీసినావేటే, మతిగాని పోయినాదేటే. ఎల్లెల్లు" అని ఆ అమ్మాయిని వెనక్కి పంపడానికి ప్రయత్నం చేస్తోంది.

బామ్మ, "యెవరే అది? మాలజంగంగాడి కూతురేనా? యేమే, ఇంట్లోకి జొరబడి వచ్చేస్తున్నావ్. ఎంత ధైర్యమే నీకు? ఫో, ముండవతలకి ఫో, ఒరే వీరన్నా, ఎక్కడున్నావురా? చూడు, మాలది ఏకంగా ఇంట్లోకి తగలబడింది. అయ్యో, అయ్యో, ఇదెక్కడి చోద్యం? ముందు పోతావా లేదా" అని అరుస్తూనే వుంది.

ఆ అమ్మాయి, చేతిలో శాలువాని, కోపంగా వాకిట్లోకి బలంగా గిరవాటువేసి, గిర్రున వెనక్కి తిరిగి పారిపోయింది. శాలువా ఒడియాల మధ్యకి వెళ్లిపడింది. అంతే.

"అయిపోయింది. అంతా ఆ కాలం వాళ్లతోనే పోయింది. నిత్యాగ్నిహోత్రులన్న పేరు, ఆ నియమం, నిష్ఠ...అన్నీ గంగలో కలిసి పోయేయి. ఇదెక్కడా కనీవినీ ఎరగం. మన యింటా వంటా లేదమ్మా. కలికాలం, ఘోరకలి, ఘోరకలి, నా కళ్లైనా పోయేవి కావు. ఇంత అపచారం చూడ్డానికేనా యింకా బతికే ఉన్నాను' అంటూ ఆయాసపడుతూ బామ్మ ఏమిటేమిటో వర్ణిస్తోంది.

మాకందరికీ బామ్మని చూసి భయం వేసి, అలా చూస్తూ వుండిపోయేం. బామ్మ రామిచేత ఆ ఒడియాలపిండిని అంతా కడిగించింది. ఏదో జరగకూడనిది జరిగిపోయిందని, రకరకాలుగ కారణాలు ఊహించేసుకొని తనలో తనే మాట్లాడుకొంటూ, దుఃఖంతో కళ్లనీళ్లు పెట్టేసుకుంది. కారణం నాకేమీ అర్థం కాలేదు.

రాణీ, సీతా, పాపా కూడా మాలపిల్లని ముట్టుకోకూడదని, శాలువ కప్పినా సరే దేముడికి కోపం వస్తుందనీ, అందుకే బామ్మకి కూడా కోపం వచ్చిందనీ చెప్పి, నన్ను భయపెట్టేరు. ఎందుకు ముట్టుకోకూడదో కారణం ఎవరికీ తెలీదు. రామి, వీరన్న కూడా 'మాకు తెలవదండీ' అనడమే. ఎలాగైనా మళ్లీ బామ్మనే అడగాలి అనుకొన్నాను.

ఇంక మా ప్రయాణం దగ్గరవుతూండగా, 'బామ్మా, నేనోమాట చెప్తాను నువ్వు కోప్పడనంటే' అని ఆరంభించాను.

'నిన్నెప్పుడైనా కోప్పడ్డానా, బంగారూ?'

'మరీ, నేను చెప్పేక నువ్వు ఏడవకూడదు కూడా'

'అదేమిటే, అలా విచిత్రంగా మాట్లాడుతున్నావు?'

నేనేమీ మాట్లాడలేదు.

'చెప్పుమరీ. నేనేమీ అనను. సరేనా?'



'బామ్మా, నేనూ రామీ ఆవేళ పొద్దున్నే ఏటొడ్డుకి వెళ్లేం కదా?'

'ఔను, వెళ్లేరు.'

'ఆవేళ ఎంతో చలిగా ఉంది కదా.'

'ఔనే, తల్లిగా. శీతాకాలం మరి.'

'బాగా చీకటిగా కూడా ఉంది బామ్మా.'

'ఔనురా. ఇంతకీ ఏమిటి సంగతి?'

నాకు మరి దుఃఖం ఆగలేదు. ఐనా ఏడుస్తూనే, 'ఆ అమ్మాయి ఎవరో నాకు తెలీదు బామ్మా. పాపం, చలికి వణికిపోతోందని నా శాలువా తీసి కప్పేను. ఐనా ముట్టుకోలేదులే. బామ్మా. ఒట్టు బామ్మా. ఐనా మాలపిల్లని నాకు తెలీదు బామ్మా. చలికి జ్వరం వస్తుందేమోనని. ఆ పిల్ల అక్కడ గట్టుమీద అలా చలికి వణికిపోతూ, ముడుచుకొని పడుకొంది. అక్కడ వాళ్ల అమ్మ, నాన్న, ఎవరూ లేరు బామ్మా. పాపం, అదికూడా నాలాగే చిన్నదే కదా చలికి జ్వరం వస్తుందేమో పాపం అనిపించింది.

'రాణీ, సీతావాళ్లూ అంటున్నారు, మాల పిల్లని అలా ముట్టుకొని శాలువా కప్పితే దేముడికి కూడా కోపం వస్తుందని. అందుకే నీకు కూడా కోపం అని. ఔనా బామ్మా?'

బామ్మని అలా కుదిపి కుదిపి అడుగుతున్నా, ఏమీ మాట్లాడకుండా నా వైపే అలా రెప్పవేయకుండా చూస్తూ ఉండిపోయింది.

'బామ్మా, నీక్కోపం వస్తే అరిచేవు కదా, ఆయాసం కూడా వచ్చింది కదా, మాకందరికీ నిన్ను చూస్తే ఎంతో భయం వేసింది తెల్సా? ఇప్పుడు నీకు కోపం లేదు కదా?'

'ఊహూ, కోపం లేదే!

'నిజంగా? ఆ మాలపిల్ల మీద కూడా నీకు కోపం లేదా? నిజం?' అని నేను నమ్మలేనట్లే అడిగేను బామ్మని.

'నిజంగానేరా తల్లీ. నాకిప్పుడు ఎవ్వరిమీదా కోపం లేదు. ఎప్పుడూ కోపం తెచ్చుకోను కూడా. సరేనా?'

బామ్మ మాటలు విని ఎంత సంతోష మయిందో! 'ఐతే బామ్మా, నా పరికిణీలు రెండు, ఆ పిల్లకి యిద్దామా?'

వెంటనే బామ్మే నన్ను దగ్గరకు తీసుకొని, 'బంగారు తల్లీ! అలాగే. రేపే యిద్దువుగాని' అంది.

మర్నాడు రామి వెళ్లి ఆ అమ్మాయిని ఎంత పిలిచినా, భయపడి రానందిట. రామిచేత ఆ అమ్మాయికి బట్టలు పంపిస్తానని బామ్మ చెప్పినా, బస్ స్టాండ్‌కి రిక్షా ఎక్కుతూ బామ్మకి మరీ మరీ ఆ సంగతి గుర్తు చేసేను.

ఆ అమ్మాయి సింహాచలానికి నా బట్టలతో పాటు, కొత్త బట్టలు కూడా పంపించినట్లు రాసిన బామ్మ కార్డు నేనిప్పటికీ భద్రంగా దాచుకున్నాను.

ఆ ఉత్తరం చదివేకే తెల్సింది ఆ పిల్లపేరు సింహాచలమని.

సింహాచలం, రామి, వీరినాయుడూ, అంతా ఎలా ఉన్నారో! అందర్నీ చూడాలి అనుకొంటూ పెరటి తలుపు మూస్తున్నానో లేదో అమ్మ పిలుపు వినిపించింది.

'వస్తున్నామ్మా' అని గదిలోకి వెళ్లేను.

అప్పుడే గుబురుమీసాలు, తలపాగాతో ఓ రైతు, వాడి భార్య, వచ్చి అమ్మకి నాన్నకి కాళ్లకి వంగి దండాలు పెట్టేరు. వాళ్లని నేనూ, నన్ను

వాళ్లూ ఒకేసారి గుర్తు పట్టాం. 'బంగారు తల్లి కదూ' అని వారంటే, 'రామి, వీరన్నా... ఔనా' అని నేనూ ఆనందంగా పలకరించుకొన్నాం. రామి నా రెండు చేతులూ ముద్దు పెట్టేసుకొని, కళ్లనిండా నీళ్లు పెట్టుకుంది. 'రామీ! నువ్వూ, నీ కొప్పులో మందారపువ్వూ...ఏమీ మారలేదు, అలాగే ఉన్నావు' అంటే, 'తల్లీ, నువ్వు మాత్రం? అలాగే వుండా వమ్మ. మీరొస్తున్నారని నిన్న తెలియగానే గోరింటాకు రుబ్బి ఉంచినా. ఇదుగోయమ్మ. నేను పెట్టేనా?' అని పొట్లం తీసింది.

'అమ్మా, నే నిక్కడికి వచ్చినప్పుడు గోరింట కోసం ఈ రామితో దెబ్బలాట పెట్టుకొని, ఓ రోజంతా మాట్లాడ్డం మానేశాను. గుర్తుందా, రామీ?'

'అయ్యో తల్లీ. గురుతుంది కనకే తీసుకు వచ్చిన.'

వీరినాయుడు, 'ఈ ఎర్రిది ఆ రోజుల్నే తల్సుకొంటా ఉంటదండి.'

'రామీ యేం వెర్రిది కాదు, నువ్వే' అన్నాను, చిన్నప్పటిలాగే.

నా మాటలకి అందరూ నవ్వుకున్నారు.

'ఏటో, పెద్దమ్మగోరు అయినోళ్లందర్నీ ఒగ్గేసి, కాశీలో ఉంటానని యెల్లిపోతే ఆ యమ్మ ధైర్యానికి అచ్చెర్యపోయినాం. తల్లి అదురుష్ట మంతురాలమ్మ. కాశీలో కొడుకు పక్కనే ఉంటా ఉండగా పాణాలొగిసి యెల్లిపోయినారు. ఆ యమ్మ అందరికీ చేసిన మంచే మీ అందర్నీ కాపాడతాది తల్లీ' అంటూ కళ్లుతుడుచుకుంది రామి.

వెంటనే గుర్తొచ్చి, 'రామీ, సింహాచలం ఎలా వుంది? దాన్నోసారి తీసుకురావూ?' అన్నాను.

'ఎవరమ్మా? మాలసింహాచలమా? అది మీకింకా గుర్తుందామ్మా? అది మనలోకంలో నేదండి'.

'అయ్యో, యేమయింది' అన్నాను కంగారుగా.

'అది మనలెవల్నీ గుర్తుపట్టనే పట్టదండి. ఎవరితోనూ మాటామంతీ నేదండీ.'

వీరన్న, 'నువ్వుండె' అని రామిని ఊరుకోమని మొదలుపెట్టేడు.

'అదికాదండమ్మా. అసలు, అదెప్పుడూ ఎవురుతోనో మాట్లాడకొంటా ఉంటదండి. ఎవురే అంటే ఎంకన్నబాబూ, నా దేవుడు, అంటాది. అంతా యిచిత్రంగా అనిపిస్తాది, నిజంగా ఆ తిరుపతి ఎంకన్నబాబే దానికంత బక్తి, శక్తి యిచ్చినాడేమో అని. నేకపోతే, ఆ పాటలూ, ఆ కతలూ, పద్యాలూ దాని కేరు నేర్పేరండీ? ఎప్పుడూ గాలికీ ధూళికీ తిరగాడతా ఉండేది. అట్టాటిది, పొద్దున్నే లేచి ఏటిలో తానాలేటి, ఆ పూజలేటీ, ఆ బజనలేటీ? మన ఎవురితోనూ మాటలే లేవండి. అంత సిన్నతనంలోనే అంత బక్తి! ఎంతో అదుస్టవంతురాలమ్మా' అంటూ రెండు చేతులూ ఎత్తి గాలిలో ఓ నమస్కారం పెట్టేడు.

'ఐతే దాని తిండీతిప్పలెలాగరా? ఎవరైనా దానిగురించి పట్టించుకొంటున్నారా లేదా?' అని అమ్మ అడగ్గానే--

'పూజారిగా రింటినుంచి రోజూ దానికి బోజన మండి. పెద్దమ్మగోరు కాశీకి యెల్లేముందే దాని ఆలనా పాలనా సూసుగోమని పూజారిగారికి శానా డబ్బిచ్చినారంట కద. మీకు తెలవం దేముందమ్మా' అని మాకు తెలియని విషయమే చెప్పింది రామి.

'ఆ, ఔనులే' అనేసింది, అమ్మ.

రామి, వీరన్నా మళ్లీ వస్తామని చెప్పి వెళ్లగానే, అమ్మ, నేను గుడికి బయల్దేరేం. తోవలో నేను బామ్మ మాలపిల్లకోసం పూజారిగారికి డబ్బు యిచ్చినట్లు నీకు బామ్మ చెప్పిందా అనడిగితే, లేదే అన్నది.

'మరి రామిముందు నీకు తెలిసినట్లే అన్నావూ?'

'బామ్మ చాలామందికి చాలా సాయాలు చేసేరు. చేసిన సాయం ఎప్పుడూ చెప్పుకోకూడదని అనే వారు. అర్థమైందా?'

ఇంటికి వచ్చాక, 'రత్నా, మనం కారులో వస్తుంటే మనకి భజన చేస్తూ, ఎంకన్నబాబు అంటూ కేకలు పెడుతూ ఎదురైంది కదే. అదే కాబోలు సింహాచలం? రామి, వీరన్నా చెప్పింది విన్నాక నాకలాగే అన్పించింది. ఏమంటావ్' అని అమ్మ అడగ్గానే--

'నిజమే సుమా! నాకు తోచనే లేదు. ఔను. అది మాలపిల్ల సింహాచలమే! రామి వాళ్లు చెప్పినట్లుగానే ఉంది' అన్నా, ఆశ్చర్యంగా.

రాత్రంతా నాకవే ఆలోచనలు.


అయినవాళ్లందర్నీ వదులుకొని, మమతానుబంధాలన్నీ తుంచుకొని, కాశీవిశ్వేశ్వరుడి సన్నిధిలోనే, దైవస్మరణతోనే కాలం గడుపుతానని వెళ్లి, కోరుకున్నట్లే జీవితాన్ని చాలించిన బామ్మకి; చిన్నప్పట్నించీ కూడా ఎవరి ఆత్మీయతా చవిచూడక, ఎవ్వరిదగ్గరనుంచీ ఏమీ ఆశించకుండా, రాగద్వేషాల కతీతమై తనకంటూ ప్రత్యేకమైన మరోలోకాన్ని సృష్టించుకొని దైవ నామస్మరణయందే మనసంతా లగ్నంచేసుకొన్న మాల సింహాచలానికీ తేడా యేమీ కన్పించలేదు.

ఇదే ననుకొంటా భిన్నత్వంలో ఏకత్వం! ఏకత్వంలో భిన్నత్వం!

■

## ఆరోగ్యమంత్రి గారి చిత్రం

**బా**లీవుడ్ నుంచి రాజకీయాల్లోకి ప్రవేశించి, ఆరోగ్యశాఖకు మంత్రి అయిన బాలీవుడ్ నటుడు శత్రుఘ్నసిన్హా. ఇటీవల 'ఆన్' అనే చిత్రంలో చెయ్యటానికి అంగీకరించాడు. దానికీ, తన రెగ్యులర్ డ్యూటీకీ సమయం ఎట్లా సరిపోతుందని ఒక అభిమాని అడిగిన ప్రశ్నకు, "నిజమే, రెండింటికీ సమయం సర్దుకోవటం ఇబ్బందే. పైగా ఇక్కడి పనులతో నాకు రోజుకు ఇరవై నాలుగ్గంటల సమయం కూడా సరిపోదనే అనిపిస్తుంటుంది. కానీ నిర్మాత, దర్శకుడు నా పట్ల స్నేహభావం పాటించి చలికాలంలో



పార్లమెంట్ బ్రేక్ తీసుకుంటున్న సమయంలో నాకు కాల్ షీట్లు ఇస్తామన్నారు. అందువల్ల చిత్రానికి తగినంత సమయం లభిస్తుంది. పైగా నా మిత్రులనూ, సహనటులనూ కలిసి ముచ్చటించేందుకూ, నా కుటుంబసభ్యులతో కలిసి గడిపేందుకూ ఇదో చక్కని అవకాశం" అన్నాట్ట. మంత్రంటే మాటలా మరి?

ఎస్.